**తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము**
**ప్రధాన న్యాయమూర్తి రాఘవేంద్ర సింగ్ చౌహాన్**
**మరియు**
**గౌరవనీయ న్యాయమూర్తి డాక్టర్ షమీమ్ అక్తర్**

**క్రిమినల్ అప్పీలు నంబరు.1121/2012**

**తీర్పు:(తీర్పు** రాశి వెలువరించిన వారు గౌరవనీయ డాక్టర్ షమీమ్ అక్తర్)

షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూల్ తెగల (తెగల (అత్యాచారాల నిరోధక చట్టం ) ప్రత్యేక న్యాయమూర్తి – సహితమైన– ఆరో అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి, సిక్రింద్రాబాద్, భారతీయ శిక్షాస్మృతి (ఈపిసి) లోని సెక్షన్ 364ఎ కింద అప్పీలుదారు/నిందితుడిని దోషిగా ప్రకటిస్తూ జీవిత ఖైదు, రూ.5 వేల జరిమానా విధిస్తూ, జరిమానను చెల్లించకపోతే మరో నెల జైలు శిక్ష అనుభవించాలని పేర్కొంటూ వెలువరించిన ఉత్తర్వుల వల్ల వ్యాధితుడై అప్పీలుదారు/నిందితుడు నేర శిక్షస్మృతి (సి ఆర్ పిసి) 1973 (క్లుప్తంగా 'నేరశిక్షాస్మృతి') సెక్షన్ 374(2) కింద ఈ క్రిమినల్ అప్పీలు దాఖలు చేశాడు.

2. ప్రాసిక్యూషన్ తెలిపిన వివరాల ప్రకారం క్లుప్తంగా.... వాస్తవిక (డిఫ్యాక్టి) ఫిర్యాది, సంజయ్ గుప్తా (పి.డబ్ల్యు.1) మోసగింపబడిన *బాలుడు ప్రతీక* గుప్తా (పిడబ్ల్యు.2) తండ్రి ఘటన జరిగిన నాటికి పి.డబ్ల్యు.2 సికింద్రాబాద్ రెజిమెంటల్ బజారులోని సెయింట్ మేరీ హై స్కూలులో ఆరో తరగతి చదువుతున్నాడు.పి.డబ్ల్యు.1 రోజు ఉదయాన్నే పి.డబ్ల్యు.2 ను

స్కూలులో వదిలివస్తుంటాడు. పి.డబ్ల్యు.2 స్కూల్ నుంచి సాయంత్రం రెగ్యులర్ ఆటోలో ఇంటికి తిరిగివస్తుంటాడు.

అయితే పి.డబ్ల్యు.2 03-02-2011న స్కూల్ అధికారులు ఏర్పాటు చేసిన వన విహారానికి (పిక్ నిక్) వెళ్లి తిరిగి 3 గంటలకు స్కూల్ కు వచ్చి రెగ్యులర్ ఆటో కోసం సాయంత్రం 4 గంటల వరకు స్కూల్ ప్రాంగణంలో నిరీక్షించాడు కానీ రోజు వచ్చే రెగ్యులర్ ఆటో రాలేదు.అప్పుడు స్కూల్ టీచర్ (పి.డబ్ల్యు.3) సెల్ ఫోన్ ద్వారా తండ్రి (పి.డబ్ల్యు.1) కి పి.డబ్ల్యు.2 మొబైల్ కి పోన్ చేసి విషయం చెప్పారు. పి.డబ్ల్యు-1 మరో ఆటో మాట్లాడుకుని ఇంటికి వెళ్లల్సిందిగా పి.డబ్ల్యు.2కి సూచించాడు.

దాంతో ఇంటికి వెళ్లడానికి పి.డబ్ల్యు.2 అప్పీలుదారు/నిందితుని ఆటో ఎక్కాడు.కొంత సమయం గడచిన తర్వాత ఆటో మరో దారిలో వెళ్తుండడం గమనించారు.

P.W.1 పి.డబ్ల్యు.2 ఆటో డ్రైవరు (అప్పీలుదారు/నిందితుడి)ని ఆ సంగతి అడ్డాగానే, ఇది దగ్గరి దారి అంటూ అయినా పి.డబ్ల్యు.2ని వేరే దారిలో తీసుకువెళ్లాడు. అప్పీలు దారు/నిందితుడు పి.డబ్ల్యు.2ను తన సోదరి (పి.డబ్ల్యు.6) ఉన్న చోటుకు తీసుకువెళ్లి మర్నాడు ఉదయం తనని ఇంట్లో దింపుతానని పి.డబ్ల్యు.2కు చెప్పాడు.

ఆ తర్వాత అప్పీలుదారు/ నిందితుడు పి.డబ్ల్యు.1కి ఫోన్ చేసి పి.డబ్ల్యు.2 తన అధీనంలో ఉన్నదని, అతన్ని విడుదల చేయాలంటే రూ.2 లక్షలు ఇవ్వాల్సిందిగా దురుసుగా అడిగాడు.పి.డబ్ల్యు.2 అపహరణకు గురైనట్లుగా ఫోన్ రావడంతోటే పి.డబ్ల్యు.1 పోలీసు ఠాణాలో ఎగ్జిబిట్ పి.1 ఫిర్యాదు దాఖలు చేశాడు.

P.W.1 అదే రోజు సాయంత్రం సుమారు 08:30 గంటలకు అప్పీలుదారు/నిందితుడు మళ్లీ పి.డబ్ల్యు.1తో తను డిమాండ్ చేసిన నగదును చెల్లించాల్సిందిగా పునరుద్ఘాటించాడు.అందుకు పి.డబ్ల్యు.1 తన అవశక్తత వ్యక్త పరచగానే పి.డబ్ల్యు.2ను విడుదల చేయాలంటే రూ.1.50 లక్షలు ఇవ్వాలంటూ మళ్లీ దురుసుగా అడిగాడు.మర్నాడు అనగా 04-03-2011 ఉదయం సూమారు 6.00 గంటలకు అప్పీలు దారు/నిందితుడు పి.డబ్ల్యు. 2ను తన వెంట తీసుకుని తన సోదరి ఇంటి నుంచి ఆటోలో బొరబండ బయలు దేరి దారిలో పి.డబ్ల్యు.1కి ఫోన్ చేసి నగదు గురించి ఒత్తిడి చేస్తూ ఆ డబ్బు తీసుకుని పి.వి.నరసింహారావు ఎక్స్ ప్రెస్వేలోని 78వ పిల్లర్ వద్దకు రావలసిందిగా సూచించాడు.మర్నాడు అనగా 04-03-2011 ఉదయం సూమారు 6.00 గంటలకు అప్పీలు దారు/నిందితుడు పి.డబ్ల్యు. 2ను తన వెంట తీసుకుని తన సోదరి ఇంటి నుంచి ఆటోలో బొరబండ బయలు దేరి దారిలో పి.డబ్ల్యు.1కి ఫోన్ చేసి నగదు గురించి ఒత్తిడి చేస్తూ ఆ డబ్బు తీసుకుని పి.వి.నరసింహారావు ఎక్స్ ప్రెస్వేలోని 78వ పిల్లర్ వద్దకు రావలసిందిగా సూచించాడు.కొంత సమయం తర్వాత మళ్లీ అప్పీలుదారు/నిందితుడు పి.వి. నరసింహా రావు ఎక్స్ ప్రెస్ వెలోని 99వ పిల్లర్ వద్దకు నడుచూకుంటూ వచ్చి ఆనవాలు చిక్కడానికి చేతికి పైకి ఎత్తాల్సిందిగా పి.డబ్ల్యు.1కు సూచించాడు.ఆ ప్రకారం గానే పి.డబ్ల్యు.1 99వ పిల్లర్ వద్దకు చేరుకో గానే అప్పీలుదారు/నిందితుడు అక్కడ ఒంటరిగా నిలబడి ఉండడం గమనించి చెయ్యి పైకి ఎత్తగానే అతను కూడా చెయ్యి పైకి ఎత్తాడు.పి.డబ్ల్యు.1 నగదును

అప్పీలుదారు/ నిందితునికి అప్పగించే ప్రయత్నంలో ఉండగా, సాధారణ దుస్తుల్లో (ముఫ్తీ) ఉన్న పోలీసులు అప్పీలుదారు/నిందితుదిని చుట్టుముట్టి అతడిని అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు అతన్ని విచారించగా, అక్కడే సమీపంలో ఆగి ఉన్న ఆటోలో కూర్చుని ఉన్న పి.డబ్ల్యు.2ని చూపించాడు.

3. బాధిత బాలుడి తండ్రి దాఖలు చేసిన ఫిర్యాదుపై గోపాలాపురం పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టర్ జనయ్యm (ఎల్ డబ్ల్యు.15) భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 364ఎ కింద క్రైమ్ నెంబరు.37/2011 నమోదు చేసి తదుపరి దర్యాప్తు కోసం గోపాలపురం పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టర్ కె. సబ్ ఇన్ స్పెక్టర్ కె. రమేష్ (పి.డబ్ల్యు.8)కు అప్పగించారు.దర్యాప్తు పుర్తాయిన తర్వాత సికింద్రాబాద్ లోని వివేకవతుడైన 10వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో సెక్షన్ 364ఎ నేరానికి గాను అప్పీలుదారు/ నిందితుడి పైన పిడబ్ల్యు.8 భారతీయ శిక్షస్మృతి (ఐపిసి) సెక్షన్ 364ఎ కింద చార్జ్ షీట్ దాఖలు చేశారు.

4. అప్పీలుదారు/ నిందితుడైన భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) సెక్షన్ 364ఎ కింద దాఖలైన కేసును వివేకవంతుడైన మేజిస్ట్రేట్ పరిగణనలోకి తీసుకుని (కాగ్నిజెన్స్) దాన్ని పి ఆర్సి నెంబరు.65/2011గ నమోదు చేసి నేర శిక్షాస్మృతి (సి ఆర్ పిసి) సెక్షన్ 209 కింద హైదరాబాద్ లోని సెషన్స్ డివిజన్ కు పంపడం జరిగింది, ఆవిధంగా సెక్షన్ 364 ఎ కింద పంపబడిన కేసు శిక్షర్హమైన నేరం కారణంగా కేవలం సెషన్స్ కోర్టు పరిధిలో మాత్రమే విచారణ

జరగాలన్న కారణంగా.ఐపీసీ సెక్షన్ 364ఏ కింద శిక్షార్హమైన నేరం కింద దిగువ కోర్టు ఈ కేసును 2012 ఎస్సీ నెంబర్ 19 గా నమోదు చేసింది.అప్పీలుదారు/నిందితుడు హాజరవ్వ గానే భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) సెక్షన్ 364ఎ కింద శిక్షర్హమైన నేరానికి నిందితుడి పైన చార్జ్ నమోదు చేసిన తర్వాత చదివి వినిపించినప్పుడు తను నేరం చేయలేదని, ఘటనపై విచారణ జరిపించాలంటు కోరాడు.

5. ప్రాసిక్యూషన్ కేసును నిరూపించడానికి కేసు వస్తువులు ఎం.ఓలు 1, 2 మరియు3 మాత్రమే కాకుండా ప్రాసిక్యూషన్ తరపు సాక్షులు పి.డబ్ల్యులు.1 నుంచి 8 వరకు వాంగ్మూలాలను నమోదు చేశారు ఇంకా ఎగ్జిబిట్లు పి.1 నుంచి పి.4 వరకు గుర్తువేయడం జరిగింది. (కోర్టులో విషయాన్ని రుజువు చేయడానికి గాను పత్రాన్ని రుజువు చేసి దాఖలు చేయగా కోర్టు దానిని ఎగ్జిబిట్ గా గుర్తు చేస్తుంది. దానిని ఎగ్జిబిట్ అంటారు) పి.డబ్ల్యు.1 బాధిత బాలుడి తండ్రిపి.డబ్ల్యు.2 బాధిత బాలుడు. పి.డబ్ల్యు.3 సికింద్రాబాద్ లోని సెయింట్ మేరిస్ హై స్కూల్ లో ఉపాధ్యాయుడు.పి.డబ్ల్యు.4 అంగీకారం –తో–స్వాధీనం పంచనామా సాక్షి.పి.డబ్ల్యు.5 ఆటో డ్రైవరు మరియు ప్రత్యక్ష సాక్షి.పి.డబ్ల్యు.6 అప్పీలుదారు/నిందితుని సోదరి.పి.డబ్ల్యు.7 అంగీకారం–తో–స్వాధీనం పంచనామా సాక్షి

పి.డబ్ల్యు.8 దర్యాప్తు చేపట్టి నేరారోపణ పత్రం (చార్జ్ షీట్) దాఖలు చేసిన దర్యాప్తు అధికారి.ఎక్జిబిట్ పి.1 పోలీసుల వద్ద పిడబ్ల్యు.1 దాఖలు చేసిన ఫిర్యాదు.ఎగ్జిబిట్ పి.2 అంగీకారం–తో– బలాత్కార స్వాధీన పంచనామాఎగ్జిబిట్ పి3 పి.డబ్ల్యు.6 యొక్క నేర శిక్షాస్మృతి (సి.ఆర్.పిసి) సెక్షన్ 161 వాంగ్మూలం (స్టేట్ మెంట్)ఎగ్జిబిట్ పి.4 ప్రథమ సమాచార నివేదిక (ఫస్ట్ ఇన్ ఫర్మేషన్ రిపోర్ట్).ఎమ్.ఓ.1 సెల్ పోన్ (చరవాణి ) ఎమ్.ఓ.2 సెల్ పోన్ ఎమ్.ఓ.3 ఏపి.09వై5081 రిజిస్ట్రేషన్ నంబరు ఆటో.

6. ప్రాసిక్యూషన్ సాక్ష్యం ముగిసిన తర్వాత, నిందితుడిని నేర శిక్షాస్మృతి (సి ఆర్ పి.సి) సెక్షన్ 313 కింద అతనికి విరుద్ధంగా కనబడుతున్న నేరారోపణ సమాచారం వివరించగా అతను దానిని ఖండిస్తూ తనను ఈ కేసులో తప్పుగా ఇరికించినట్టుగా నివేదించాడు.అప్పీలుదారు/నిందితుని తరపున మౌఖిక సాక్ష్యం ఏదీ నమోదు కాలేదు కానీ నేరశిక్షాస్మృతి (సిఆర్పిసి ) సెక్షన్ 161 కింద పి.డబ్ల్యు.2 వాంగ్మూలం (స్టేట్ మెంట్) ఎగ్జిబిట్ డి1 గాను మరియు నేరశిక్షాస్మృతి (సిఆర్ పిసి) సెక్షన్ 161 కింద పి.డబ్ల్యు.3 వాంగ్మూలం (స్టేట్ మెంట్) ఎగ్జిబిట్ డి2 గా గుర్తువేయడం జరిగింది.

7. మౌఖిక మరియు లిఖిత పూర్వక సాక్ష్యాలు రెంటిని ఇంకా తన ముందున్న నివేదనల్ని విశ్లేషించిన మీదట అప్పీలుదారు/ నిందితుడు భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) సెక్షన్ 364ఎ కింద శిక్షర్హమైన నేరం చేసినట్టుగా ప్రాసిక్యూషన్ సహేతుకమైన సమస్త సందేహాలకు అతీతంగా నిరూపించగలిగిందని ట్రయల్ కోర్టు అభిప్రాయ పడుతూ తదనుసారం పైన తెలిపిన విధంగా దోషిగా నిర్ధారించి శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది.అందువల్లే అప్పీలుదారు/నిందితుడు ఈ

క్రిమినల్ అప్పీలు దాఖలు.

8. అప్పీలుదారు/నిందితుని తరపున విద్యావంతురాలైన న్యాయవాది శ్రీమతి. సి.వస్తుందరా రెడ్డి వాదనలను మరియు రాష్ట్రం తరపున విద్యావంతురాలైన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ మతి శ్రీ దేవి వాదనలను విన్నాము. రికార్డు పరిశీలించాము.

9. అప్పీలుదారు/నిందితుని తరపున విద్యావంతురాలైన న్యాయవాది శ్రీమతి సి.వసుంధరా రెడ్డి వాదనలను వినిపిస్తూ ట్రయల్ కోర్టు నమోదు చేసిన నిర్ణయలు శాసన విరుద్ధం గాను మరియు సాక్ష్యానికి బలం చేకూర్చే విధంగా సబబైన కారణాలతో కూడి లేవని నివేదించారు.

ఇంతే కాదు, దిగువ కోర్టు ఆస్తికరమైన పి.డబ్ల్యులు 1 నుంచి 5 మరియు 8 సాక్షుల సాక్ష్యాల పైన హెచ్చుగా ఆధారపడి పొరపాటు చేసింది.పి.డబ్ల్యు.2 బాల సాక్షి అతను తన క్రాస్ ఎక్జమినేషన్లో ప్రాసిక్యూషన్ కు అనుకూలంగా సాక్ష్యం చెప్పాల్సిందిగా నూరి పోసినట్టుగా ఒప్పుకున్నాడు.పి.డబ్ల్యు.2 తన వాంగ్మూలంలో తనతో అప్పీలుదారు/నిందితుడు మంచి గానే వ్యవహరించాడని, తనని ఎంత మాత్రం బెదిరించ లేదని వివరించాడు.ప్రాసిక్యూషన్ నివేదించినట్టుగా రూ.2 లక్షలు డిమాండ్ చేయలేదు.నిందారోపణ నిరూపించడానికి బలమైన మరియు నమ్మదగిన సాక్ష్యమేదీ లేదు. అందువల్ల భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) సెక్షన్ 364ఎ కింద అవసరమైన నిబంధనలను నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైంది. విద్యావంతురాలైన న్యాయవాది మహమ్మద్ ఫైజాన్ అహమ్మద్ అలియాస్ కాలు వర్సెస్ స్టేట్ ఆఫ్ బిహార్ [2013 (2) ఎ.యల్.డి (క్రిమినల్) 103 (యస్.సి)] కేసు ఆధారంగా అప్పీలు దారు/నిందితుని పైన నమోదయిన దోష నిర్ధారణ మరియు శిక్షను రద్దు చేసి అప్పీలు అనుమతించాల్సిందిగా అంతిమంగా అభ్యర్థించింది.

10. మరోవైపు, రాష్ట్రం తరపున విద్యావంతురాలైన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూషన్ శ్రీమతి జె.

శ్రీదేవి వాదనలను వినిపిస్తూ ప్రాసిక్యూషన్ పి.డబ్ల్యులు.1 నుంచి 8 వరకు వాంగ్మూలాలు నమోదు చేసిందని మరియు కేసు వస్తువులు ఎం ఓస్ 1 నుంచి 3 వరకు మాత్రమే కాకుండా ఎగ్జిబిట్లు పి.1 నుంచి పి.4 వరకు గుర్తువేయడం జరిగిందని నివేదించింది.పి.డబ్ల్యులు 6 మరియు 7 మినహాయించి తతిమ్మా ప్రాసిక్యూషన్ కేసును సమర్థించారు. అంతేకాదు, అప్పీలుదారు/నిందితునికి వ్యతిరేకంగా అబద్ధపు సాక్ష్యం చెప్పడానికి పి.డబ్ల్యులు 1, 2 మరియు 5కు ఎటువంటి శతృత్వం గాని ద్వేషం గాని లేవు. మరెలాంటి కారణము లేదు. ప్రాసిక్యూషన్ సాక్ష్యం ఖండింపలేని విధంగా స్థిరంగా ఉంది.పి.డబ్ల్యు.2ను చంపుతాన్నన బెదిరింపుతో అప్పీలుదారు/నిందితుడు బాధిత బాలుడి (పి.డబ్ల్యు.2) తండ్రి పి.డబ్ల్యు.1 నుంచి రూ.2 లక్షలు డిమాండ్ చేశాడు. పోలీసులు అప్పీలుదారు/నిందితుడిని రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు.ట్రయల్ కోర్టు రికార్డులోని సాక్ష్యాన్నంతటిని క్షుణ్ణంగా పరిశీలించి అప్పీలుదారు/నిందితుడిని భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) సెక్షన్ 364ఎ కింద శిక్షర్హమైన నేరానికి గాను దోషిగా నిర్ధారించి విధించిన శిక్ష సహేతుకమే. సవాలు చేయబడిన తీర్పులో కలగజేసునేందుకు సబబైన కారణలేవీ లేవని పేర్కొంటూ అంతిమంగా అప్పీలు డిస్మిస్ చేసి దిగువ కోర్టు ఉత్తర్వులను కొనసాగించాల్సిందిగా నివేదించింది.

11. ఇరు పక్షాల వాదనల దృష్ట్యా, పరిశీలనకు వచ్చిన విషయాలు ఈ కింది విధంగా ఉన్నాయి:

1. *బాధిత బాలుడు ప్రతిక్ గుప్తా (పి.డబ్ల్యు.2) అప్పీలుదారు/నిందితుడిని కిడ్నాప్ చేయడం వాస్తవమేనా? కిడ్నాప్ చేసిన తర్వాత బాధితుని తండ్రి పి.,డబ్ల్యు.1 వద్ద నుంచి రూ.2లక్షలు డిమాండ్ చేయడం నిజమేనా?*
2. *భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) సెక్షన్ 364ఎ కింద శిక్షర్హమైన నేరానికి గాను అప్పీలుదారు/నిందితుడిని షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూల్ తెగలు*

[1] 2013 (2) ALD (Crl.) 103 (SC)

*(అత్యాచారాల నిరోధక చట్టం) ప్రత్యేక న్యాయమూర్తి –సహితమైన – 6వ అదనపు మెట్రో పాలిటన్ సెషన్స్ జడ్జి, సికింద్రాబాద్, దోషిగా ప్రకటిస్తూ 01-11-2012న సెషన్స్ కేసు నంబర్.19/2012లో జీవిత ఖైదు విధిస్తూ వెలువరించిన ఉత్తర్వులు రద్దు చేయడానికి అర్హమైనదా?*

12. **విషయాలు:-ఇరు** పక్షాలు సమర్పించిన నివేదికల దృష్ట్యా, ప్రాసిక్యూషన్ ప్రాసిక్యూషన్ సాక్ష్యాన్ని ఇక్కడ స్పష్టంగా పేర్కొనడం సుముచితం.

13. వాస్తవిక *(డి ఫ్యాక్టో)* ఫిర్యాది డబ్ల్యు.1 (బాధితుడు పి.డబ్ల్యు.2 తండ్రి) తన వాంగ్మూలంలో ఈ విధంగా పేర్కొన్నాడు. అతను రాణీ గంజ్ లోని గణేష్ ట్యూబ్ ఏజెన్సీలో సూపర్ వైజరుగా పని చేస్తున్నాడు.అతనికి ఓ కుమారుడు ఉన్నాడు. అతని పేరు ప్రతీక గుప్తా (పి.డబ్ల్యు.2)పి.డబ్ల్యు.2ను, ప్రైవేట్ రిసార్ట్స్ కు వెళ్లడానికి వీలుగా, అతను 03-02-2011న స్కూల్ వద్ద దింపాడు.ఆ రోజు సాయంత్రం 4 గంటలకు పి.డబ్ల్యు.2 తన టీచర్ (పి.డబ్ల్యు.3) మొబైల్ నుంచి రోజు వచ్చే రెగ్యులర్ ఆటో వెళ్లిపోయిందని తనకు పోన్ చేయడంతో, మరో ఆటోలో ఇంటికి వెళ్లమని చెప్పాడు.

సాయంత్రం 05:30 వరకు అతను వేచి ఉన్నప్పటికీ తన కొడుకు ఇంటికి చేరుకోకపోవడంతో అతను ఆఫీసులో అనుమతి తీసుకుని కొడుకు వెతకసాగాడు.ఇంతలో సాయంత్రం 6 గంటలకు పి.డబ్ల్యు.2 తన వద్ద ఉన్నాడని, అతన్ని విడిచి పెట్టాలంటే రూ.2 లక్షలు ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేస్తూ ఒక వ్యక్తి నుంచి అతనికి పోన్ వచ్చింది.తన వాంగ్మూలలో అతను ఇంకా వివరిస్తూ. అతను తన అధికారి (బాస్) పదం కుమార్ జైన్ కు పోన్ చేసి జరిగిన విషయం తెలియ పర్చాడు.తను కూడా పోలీసు స్టేషన్ కు వస్తున్నంటూ పదమ్ కుమార్ జైన్ పి.డబ్ల్యు.1ను పోలీసు స్టేషన్ కు రమ్మనమని చెప్పాడు.అప్పుడు ఆ ఇద్దరూ పోలీసు స్టేషన్ కు వెళ్లి పి.డబ్ల్యు.1 సంతకంతో ఎగ్జిబిట్ పి.1 ఫిర్యాదును దాఖలు చేశారు.మర్నాడు అనగా 04-02-2011న అతన్ని నగదు తీసుకుని

పి.వి.నరసింహ రావు ఎక్స్ ప్రెస్వేలోని 95వ పిల్లర్ వద్దకు రావలసిందని ఉదయం 08:30 గంటలకు అతనికి కిడ్నాపర్ వద్ద నుంచి పోన్ వచ్చింది. తదనుసారం, అతను టాస్క్ పోర్స్ బృందంతో అక్కడికి వెళ్లాడు.ఆనవాలు చిక్కడానికి వీలుగా అతన్ని చేయ ఎత్తాల్సిందిగా సూచిస్తూ అప్పీలుదారు/నిందితుడు పిడబ్ల్యు.1 నగదును అప్పగించియాన వెంటనే బాలుడిని (పి.డబ్ల్యు.2) అతనికి అప్పగిస్తానన్నాడు.పి.వి. నరసింహారావు ఎక్స్ ప్రెస్వే వద్దకు చేరుకుని పి.డబ్ల్యు.1 తన చేతిని ఎత్త గానే కిడ్ నాపర్ (నిందితుడు) అక్కడకు రావడంతోటే తక్షణం కొన్ని సెకన్లలో పోలీసులు అతన్ని చుట్టు ముట్టారు.

పి.డబ్ల్యు.1 తన వాంగ్మూలంలో తనకు పోన్ చేసి రూ.2లక్షలు డిమాండ్ చేసిన వ్యక్తి (అప్పీలుదారు/నిందితుని)గా గుర్తించినట్టు నిర్థిష్టంగా పేర్కొన్నాడు. అతను వాంగ్మూలంలో ఇంకా చెబుతూ... పోలీసులు అప్పీలుదారు/నిందితుడిని ప్రశ్నించినప్పుడు సమీపంలోనే ఆటోలో కూర్చుని ఉన్న తన కొడుకు (పి.డబ్ల్యు.2)ను అప్పీలుదారు/నిందితుడు చూపడంతోటే పోలీసులు పి.డబ్ల్యు.2ను, ఆటోను చుట్టముట్టారు.ఆ తర్వాత అప్పీలుదారు/ నిందితుడిని గోపాలపురం పోలీసు స్టేషన్ కు తీసుకు వెళ్లారు.తన కుటుంబ సభ్యుల ప్రతి పాదన పైన తను తప్పుడు ఫిర్యాదు దాఖలు చేశాడంటూ తన క్రాప్ ఎగ్జామేనేషన్ లో సూచించిన విషయాన్ని పి.డబ్ల్యు.1 ఖండించాడు.తన కొడుకు (పి.డబ్ల్యు.2)ను కిడ్నాప్ చేసింది మరియు రూ.2లక్షలు డిమాండ్ చేసిన వ్యక్తి అప్పీలుదారు/నిందితుడు కాదంటూ చేసిన సూచనను కూడా అతను తన క్రాస్ ఎగ్జామినేషన్ లో ఖండించాడు.

ఒక బ్యాగ్ లో రూ.1000/- నోట్లు పెట్టుకుని సదరు నగదును పోలీసులకి అప్పగించినట్లుగా అతను తన వాంగ్మూలంలో పేర్కొన్నాడు.

14. బాధిత బాలుడు ప్రతీక గుప్తా (పి.డబ్ల్యు.2) వాంగ్మూలంలో తను రెజిమెంటల్ బజారులోని

సెయింట్ మెరిస్ హై స్కూల్ లో 7వ క్లాసు చదువుతున్నావని పేర్కొన్నాడు.03-02-2011న తను వన విహారానికి (పిక్ నిక్) వెళ్లిన విషయాన్ని, మరియు సాయంత్రం రోజూ రెగ్యులర్ గా వచ్చే ఆటో కనిపించకపోవడంతో తన టీచర్ (పి.డబ్ల్యు.3) సెల్ పోన్ ద్వారా తన తండ్రికి పోన్ చేసిన విషయం కూడా వాంగ్మూలంలో చెప్పాడు.అతను తన వాంగ్మూలంలో ఇంకా చెబుతూ. పి.డబ్ల్యు.1 చెప్పిన విధంగా ఇంటికి వెళ్లడానికి తను వేరే ఆటో ఎక్కడని, తను సెయింట్ మేరిస్ కాలేజీ సమీపానికి వెళ్లగానే తన ఆటోలో కొత్త మనిషి ఎక్కడాని, ఆటో డ్రైవరు ఇంకా ఆ కొత్త మనిషి పరస్పరం గొడవ పడ్డారని ఆ తర్వాత ఆ కొత్త మనిషి మార్గ మధ్యలో ఆనంద్ థియేటర్ వద్ద దిగి వెళ్లిపోయాడు.అప్పుడు పి.డబ్ల్యు.2 ఆటో డ్రైవరుతో తనను తీసుకువెళ్తున్న దారి సరియైనది కాదని తెలుపడంతో, ఈ దారిలో ఎలాంటి అడ్డంకులు ఉండవని, ఇంటికి త్వరగా చేరుకోవచ్చని అతను చెప్పాడు.అతను తన వాంగ్మూలంలో ఇంకా చెప్తూ.... ఆటో డ్రైవరు తనని తెలియని ప్రాంతానికి తీసుకు వెళ్లాడు అది అతని ఇల్లు. ఆ తర్వాత అతను పి.డబ్ల్యు.1కి పోన్ చేసి సరైన చిరునామా తెలుసుకుని తనని ఇంట్లో దింపుతానంటూ కొంతసేపు ఆగమని చెబుతూ బాలుడిని తనసోదరి (పి.డబ్ల్యు.6) ఇంటికి తీసుకువెల్లాడు.అతని సాక్ష్యం నమోదు చేస్తుండగా, తనని ఆ సాయంత్రం ఆటోలో తీసుకువెళ్లింది అతనేనంటూ అప్పీలుదారు/నిందితుడిని పి.డబ్ల్యు.2 గుర్తించాడు.అతను వాంగ్మూలంలో ఇంకా చెప్తూ... తను పి.డబ్ల్యు.6 ఇంట్లో ఉండగా మర్నాడు ఉదయం తనని ఇంట్లో దిగబెడతానని అప్పీలుదారు/నిందితుడు చెప్పాడు.అప్పీలుదారు/నిందితుడు మళ్లీ పి.డబ్ల్యు.1కు పోన్ చేసి తన ఎదురుగానే రూ.2 లక్షలు డిమాండ్ చేశాడని ఇంకా ఈ విషయాన్ని పోలీసులకు చెప్పొద్దని కూడా పి.డబ్ల్యు.1కు తెలిపాడు.

తర్వాత, తనను అప్పీలుదారు/నిందితుడు పి.వి.నరసింహారావు ఎక్స్ ప్రెస్ వే వద్దనున్న 78వ పిల్లర్ వద్దకు తీసుకు వెళ్లాడు.పి.డబ్ల్యు.2 తన వాంగ్మూలంలో ఇంకా చెప్తూ... ఆటో దగ్గర నిలబడి తను

పి.డబ్ల్యు.1 సూట్ కేసు చేత బుచ్చుకుని ఉండదమ్ చూశానని, ఆ సమయంలో, పోలీసులు అప్పీలుదారు/నిందితుడిని పట్టుకుని తను ఉన్న చోటకి తీసుకువచ్చారని వివరించాడు.పి.డబ్ల్యు.2 తన వాంగ్మూలంలో ఇంకా చెప్తూ... ఆటో దగ్గర నిలబడి తను పి.డబ్ల్యు.1 సూట్ కేసు చేత బుచ్చుకుని ఉండదమ్ చూశానని, ఆ సమయంలో, పోలీసులు అప్పీలుదారు/నిందితుడిని పట్టుకుని తను ఉన్న చోటకి తీసుకువచ్చారని వివరించాడు.తన క్రాప్-ఎగ్జామినేషన్ లో తను స్వీయ వాంగ్మూలం (చీఫ్ ఎగ్జామినేషన్ )లో చెప్పిన విషయాలను పునరుద్ఘాటించాడు. తను అబద్ధపు సాక్ష్యం చెబుతున్నాడన్న సూచనను అతను తిరస్కరించాడు.

15. సికింద్రాబాద్ లోని సెయింట్ మేరీస్ హై స్కూలులో టీచరుగా పని చేస్తున్న పి.డబ్ల్యు.3 సాక్ష్యం తెలియ జేస్తున్న ప్రకారం పి.డబ్ల్యు.2 వాళ్ల స్కూల్ విద్యార్థి గత ఏడాది, స్కూలు సిబ్బంది, పిల్లలు పి.డబ్ల్యు.2తో సహ శ్రీనిధి రిజిస్టార్స్ కు వన విహారానికి (పిక్ నిక్) వెళ్లారు. వాళ్లు సాయంత్రం 4 గంటలకు స్కూలుకు తిరిగి వచ్చారు.తమ తమ తల్లి దండ్రులు తీసుకుపోవడంతో కొందరు విద్యార్థులు స్కూలు నుంచి వెళ్లిపోయారు. మరి కొందరు వాళ్ల తల్లి దండ్రులు రాకపోవడంతో అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది.పి.డబ్ల్యు.3 తన వాంగ్మూలంలో ఇంకా చెప్తూ. పి.డబ్ల్యు.2 కూడా ఆటో కోసం వేచి ఉన్నాడని, సాధారణంగా అతని తండ్రి దించేవాడని వివరించింది.పి.డబ్ల్యు.2 తన సెల్ పోన్ తీసుకుని రోజూ రెగ్యులర్ గా వచ్చే ఆటో రాలేదని తండ్రికి పోన్ చేశాడు.ఆ తర్వాత పి.డబ్ల్యు.2ను వేరే ఆటోలో ఇమిత్కి వెళ్లాల్సిందిగా పి.డబ్ల్యు.1 చెప్పాడు. తను ఆటో డ్రైవరు ముఖం చూడలేదని చెప్పింది.తాము వనవిహారం (పిక్ నిక్) నుంచి స్కూల్ కి మధ్యహ్నం 2 గంటలకి తిరిగి వచ్చామని, ఎగ్జిబిట్ డి2లో ఉన్న విధంగా పోలీసులకు చెప్పినట్టుగా సూచించిన విషయాన్ని ఆమె తన క్రాస్ ఎగ్జామినేషన్ లో ఖండించింది.పి.డబ్ల్యు.2 మరియు అతని తండ్రి (పి.డబ్ల్యు.1) మధ్య జరిగిన సంభాషణ తనకు తెలియదని ఆమె పేర్కొంది.

16. పంచనామా సాక్షి పి.డబ్ల్యు.4 వాంగ్మూలం ప్రకారం 04-02-2011న తనను మధ్యాహ్నం 12.30 గంటలకు గోపాలాపురం పోలీసు స్టేషన్ కు పిలించారు.అక్కడ పి.డబ్ల్యు.1 ఉండడం గమనించాడ తను. అతను అంగీకారం-తో-స్వాధీనం పంచనామా, ఎగ్జిబిట్ పి2.లో సంతకం చేశాడు.

ఈ పంచనామా కింద పోలీసులు రెండు మొబైల్ ఫోన్ లను, ఏం౦లు 1మరియు 2ను స్వాధీనం చేసుకున్నారు.

17. పి.డబ్ల్యు.5 వాంగ్మూలం ప్రకారం అతను వృత్తి రీత్యా ఆటో డ్రైవరు.14-02-2011న ఉదయం 7.30 గంటలకు అతను ప్రయాణికుల కోసం అత్తాపూర్ రోడ్డులో నిరీక్షిస్తున్నాడు.ఇంతలో ఒక వ్యక్తి బాలుడితో తన వద్దకు వచ్చి రేతి ఫైల్ బస్టాప్ కు తన ఆటోను కుదుర్చుకున్నాడు.ఇద్దరూ రూ.150/కు బేరం కుదుర్చుకుని తన ఆటో ఎక్కారు. మార్గమధ్యంలో బాలుడి తోపాటు ఉన్న వ్యక్తి తన సెల్ ఫోన్ ను పని చేయడం లేదని చెప్పి పి.డబ్ల్యు.5 సెల్ ఫోను తీసుకుని పక్కకు వెళ్లి ఎవరికో ఫోన్ చేసి కొంతసేపు మాట్లాడిన తర్వాత అతనికి సెల్ ఫోను తిరిగి ఇచ్చేశాడు.వాళ్లు పి.వి. నరసింహారావు ఎక్స్ ప్రెస్ వేలోని 78వ పిల్లర్ సమీపంలోకి చేరుకోగానే ఆ వ్యక్తి అతనిని ఆటో ఆపు చేయాల్సిందిగా కోరాడు.ఆ తర్వాత ఆ వ్యక్తి తను స్నేహితుని కోసం నిరీక్షిస్తున్నాంటూ మళ్లీ అతని సెల్ఫోన్ ను తీసుకున్నాడు.ఆ వ్యక్తి 78వ పిల్లర్ వద్దకు చేరుకో గానే మఫ్టీ (యూనిఫాంలో లేకుండా సాధారణ దుస్తుల్లో)లో ఉన్న వ్యక్తులు అతడిని ఇంకా అతనితోపాటు వచ్చిన బాలుడిని చుట్టు ముట్టారు.కోర్టులో సాక్ష్యం చెబుతుండగా పి.డబ్ల్యు.5 అతన్ని అప్పీలుదారు/నిందితునిగా గుర్తు పట్టాడు. ఆ తర్వాత తన ఆటోలో ప్రయాణించిన బాలుడు కిడ్నాప్ అయినట్టుగా గ్రహించాడు.పోలీసులు తనని విచారించినట్టు గాను, తన వాంగ్మూలాన్ని (స్టేట్ మెంట్ ను ) నమోదు చేసినట్టుగా కూడా అతను వెల్లడించాడు.

18. పి.డబ్ల్యు.6 అప్పీలుదారు/నిందితుని సోదరి ఆమె ప్రాసిక్యూషన్ కేసును సపోర్టు చేయకపోవడంతో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆమెను ప్రతీకుల సాక్షి (హో స్టైల్స్) గా ప్రకటించారు.

19. పంచనామా సాక్షి–పి.డబ్ల్యు.7 సాక్ష్యం చెబుతూ 04–02–2011న సుమారు 11 గంటలకు తను పి.డబ్ల్యు.4తో కలిసి గోపాలాపురం పోలీసు స్టేషన్ ను వెళ్లానని, పోలీసులు తన సంతకం తీసుకున్నారని వివరించాడు.అంగీకారం–తో–స్వాధీనం పంచనామాలో తన సంతకాన్ని ఎగ్జిబిట్ పి.2గా గుర్తు వేశారు. అత్తిడిని ప్రతికూల సాక్షి (హూ స్టైల్)గా ప్రకటించారు.

20. దర్యాప్తు అధికారి పి.డబ్ల్యు.8 సాక్ష్యం ప్రకారం, 03–02–2011న పి.డబ్ల్యు.1 గోపాలాపురం పోలీసు స్టేషనుకు వచ్చి వి. జనయ్య, సబ్–ఇన్స్ స్పెక్టర్ ఎల్ డబ్ల్యు.15కు ఎగ్జిబిట్ పి.1ను సమర్పించాడు. అతను అప్పీలుదారు/నింధితుని పైన క్రైమ్ నంబరు.37/2011లో భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) సెక్షన్ 364ఎ కింద కేసు నమోదు చేశారు. దానిపై ప్రధమ సమాచార నివేదిక (ఎఫ్ ఈ ఆర్) ఎగ్జిబిట్ పి.4 నమోదైంది. ఆ తర్వాత సబ్ ఇన్ స్పెక్టర్ వి.జానయ్య ఎల్.డబ్ల్యు.15 తదుపరి దర్యాప్తు కోసం కేసు ఫైలు తనకు ఒప్ప జెప్పాడు.దర్యాప్తు సమయంలో టాస్క్ ఫోర్స్ బృందంలోని నరసయ్య ఎల్.డబ్ల్యు.12, శ్యాంబాబు ఎల్.డబ్ల్యు.13 మరియు రదేశ్ మురళి ఎల్.డబ్ల్యు.14, పోలీసు ఇన్స్ స్పెక్టర్ అప్పీలుదారు/ నిందితుడిని నిర్బంధములోకి తీసుకుని తన ముందు ప్రవేశ పెట్టారు.అతను పి.డబ్ల్యులు.4 ఇంకా 7ను పిలించాడు. వాళ్ల సమక్షంలో అప్పీలుదారు/నిందితుడు నేరాన్ని అంగీకరించాడు.అతను అంగీకారం మరియు స్వాధీనం పంచనామా ఎగ్జిబిట్ పి.2 నమోదు చేశాడు. అతను ఎగ్జిబిట్ పి.2 కింద సెల్ ఫోన్ లు ఎం ఓలు 1 మరియు 2 స్వాధీనం చేసుకున్నారు.అనంతరం అప్పీలుదారుని/ నిందితుడిని అరెస్టు చేసి జుడీషియల్ రిమాండ్ కు తరలించారు.దర్యాప్తు సమయంలో అతను పి.డబ్ల్యులు.1, 2, 3, 5 మరియు 6 ఇంకా షహినా బేగం ఎల్ డబ్ల్యు.5లను విచారించి వాళ్ల వాంగ్మూలాలను (స్టేట్

మెంట్లు) నమోదు చేశారు.అతను ఇంకా సాక్ష్యం చెబుతూ.. తను టాస్క్ పోర్స్ పోలీసు సిబ్బందిని సయితం విచారించాడని మరియు దర్యాప్తు పుర్తయిన తర్వాత చార్జ్ షీట్ దాఖలు చేశానని వివరించాడు.

21. ఈ కేసులో పి.డబ్ల్యు.1, 2 , 3 మరియు 5 ప్రధాన సాక్షులు పి.డబ్ల్యు.1 బాధిత బాలుడి (పి.డబ్ల్యు.2) తండ్రి. తను రాణిగంజ్లో గణేష్ ట్యూబ్ ఏజన్సీలో సూపర్ వైజరుగా చేస్తున్నానని పి.డబ్ల్యు.1 తన వాంగ్మూలంలో స్పష్టంగా, వివరంగా చెప్పాడు.పి.డబ్ల్యు.1 బాధిత బాలుడి (పి.డబ్ల్యు.2) తండ్రి. తను రాణిగంజ్లో గణేష్ ట్యూబ్ ఏజన్సీలో సూపర్ వైజరుగా చేస్తున్నానని పి.డబ్ల్యు.1 తన వాంగ్మూలంలో స్పష్టంగా, వివరంగా చెప్పాడు.ప్రతిక్ గుప్తా పి.డబ్ల్యు.2 అతని కొడుకు 03-02-2011న అతను తన కొడుకును ప్రైవేట్ రిజిస్ట్రార్స్ వెళ్లెందుకు వీలుగా స్కూలు వద్ద దింపాడు.అదే రోజు సాయంత్రం 4 గంటలకు వాన విహారం (పిక్ నిక్) నుంచి తిరిగి రావడంతోటే పి.డబ్ల్యు.2 అతనికి తన టీచర్ మొబైల్ నుంచి పోన్ చేసి రోజు రెగ్యులర్ గా వచ్చే ఆటో డ్రైవరు రాలేదని చెప్పడంతో మరో ఆటో మాటాడుకుని ఇంటికి వెళ్ళాల్సిందిగా చెప్పాడతను.

పి.డబ్ల్యు.3 స్కూల్ టీచర్ పి.డబ్ల్యు.1కి ఆమె మొబైల్ నుంచే పి.డబ్ల్యు.2 పోన్ చేశాడు.పి.డబ్ల్యు.1 సాక్ష్యాన్ని అతను సాక్షాన్ని అతను సమర్ధించాడు.బాధితుడు పి.డబ్ల్యు.2 కూడా తన వాంగ్మూలంలో తను 03-02-2011న వనవిహరాని (పిక్ నిక్)కి వెళ్ళినట్లు గాను, సాయంత్రం తిరిగి వచ్చే సరికి రోజు వచ్చే రెగ్యులర్ ఆటో కనబడకపోవడంతో తన టీచర్ (పి.డబ్ల్యు.3) సెల్ పోన్ నుంచి తన తండ్రికి చెప్పినట్టుగా వివరించాడు.నిందితునికి వ్యతిరేకంగా తప్పుడు సాక్ష్యం చెప్పడానికి పి.డబ్ల్యులు 1, 2 మరియు 3 లకు అతనితో ఎటువంటి శతృత్వం గాని లేక మారేతర కారణం గాని లేదు.తన యజమాని పదమ్ కుమార్ జైన్ సలహా మీద తను పోలీసు స్టేషన్ కు వెళ్లి ఎగ్జిబిట్ పి1. ఫిర్యాదును దాఖలు చేసినట్టుగా పి.డబ్ల్యు.1 తన వాంగ్మూలంలో నిర్ధిష్టంగా పేర్కొన్నాడు.పి.డబ్ల్యులు

1 మరియు 2 వాంగ్మూలాలను ఎగ్జిబిట్ పి.1 ఫిర్యాదు బలపరుస్తుంది.ఆ రోజు సాయంత్రం పి.డబ్ల్యు.2ను వేరే ఆటోలో తీసుకెళ్లిన విషయానికి సంబంధించి పి.డబ్ల్యు.2ను వేరే ఆటోలో తీసుకెళ్లిన విషయానికి సమబంధించి పి.డబ్ల్యు.3 వాంగ్మూలం కూడా పి.డబ్ల్యు.2 సాక్షాన్ని బలపరుస్తుంది.

P.W.2 పి.డబ్ల్యులు.1, 2 మరియు 3 సుధీర్ఘమైన క్రాస్ ఎగ్జామినేషన్ చేయబడినప్పటికి, వాళ్ల సాక్ష్యం ఎక్కడా తొణకలేదు.పి.డబ్ల్యులు.1, 2 మరియు 3 వాంగ్మూలాలు స్థిరత్వంతో కూడియున్నవి మాత్రమే కాదు, బలపరిచే సాక్ష్యాలు కూడా.వారి సాక్ష్యాలను విస్మరించడానికి ఎలాంటి కారణాలు కనిపించడం లేదు.కిడ్నాప్ అయిన పి.డబ్ల్యు.2ను డబ్బిచ్చి విడుదల కల్పించే విషయానికి సంబంధించి సాక్ష్యంలో లోపాలు గాని వైరుధ్యాలు గాని లేవు.

22. పి.డబ్ల్యు.4 తన వాంగ్మూలాంలో ఎగ్జిబిట్ పి.2 పంచనామా కింద రెండు సెల్ పోన్లు ఎంఓలు 1 మరియు 2 స్వాధీనం చేసుకున్నట్లు చెప్పాడు.అప్పీలుదారు / నిందితుడు పి.డబ్ల్యు.2తో పాటు రూ.150/– లకు రేతే ఫైల్ వెళ్లేందుకు తన ఆటోను కుదుర్చుకున్నాడని, తన సెల్ పోన్ ను వాడుకున్నాడని మరియు పి.వి.నరసింహ రావు ఎక్స్ ప్రెస్ వెలోని 78వ పిల్లర్ వద్దకు ఆటోను తీసుకు వెళ్లడం, అక్కడ ఆటోను నిలపడం, ఆ తర్వాత అక్కడ అప్పీలుదారుని/నిందితుడిని పోలీసు లు చుట్టూ ముట్టడం స్పష్టంగా వివరించాడు.పి.డబ్ల్యు.5 అపరిచితుడు. అతనికి అప్పీలుదారు / నిందితుడితో గాని లేక పి.డబ్ల్యులు.1 మరియు 2తో గాని ముందస్తు పరిచయమంటూ ఏదీ లేదు.తను స్వీయ వాంగ్మూలం (చీఫ్ ఎగ్జామినేషన్)లో ఎదైతే వాంగ్మూలం మిచ్చాడో క్రాస్ ఎగ్జామినేషన్ లోనూ పి.డబ్ల్యు.5 అదే పునరుద్ఘాటించాడు.పి.డబ్ల్యు.5 సత్యాసంధత గల సాక్షి. అతని వాంగ్మూలాన్ని సందేహించాడానికి ఎటువంటి కారణము లేదు.

23. భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) 364ఎలో పొందుపరిచిన నిబంధన ఇక్కడ ప్రస్తావించడం

సముచితం అది కింది విధంగా ఉంది:–

> ***364ఎ. ఎవరైనా వ్యక్తిని అపహరణ చేసి,*** *అపహరించినా, అపహరించినా, నిర్బంధంలో ఉంచినా, అట్టి వ్యక్తిని చంపేస్తానని పట్టుకొనుట గాయపరుస్తానని పట్టుకొనుట లేదా అతని చట్టము ద్వారా, అటువంటి వ్యక్తిని చంపవచ్చు, గాయపరచవచ్చు, లేదా ఏదైనా విదేశీ రాష్ట్రం లేదా అంతర్జాతీయ ప్రభుత్వ సంస్థను లేదా ఏదైనా ఇతర వ్యక్తిని బలవంతం చేయడానికి లేదా ఏ పని చేయకుండా ఉండటానికి లేదా విమోచన ద్రవ్యం చెల్లించకుండా ఉండటానికి లేదా యావజ్జీవ కారాగార శిక్షకు కూడా గురవుతారు, మరియు జరిమానా కూడా విధిస్తారు.*

పైన పేర్కొన్న చట్ట నిబంధన కేవలం గమనించినంత మాత్రాన భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) సెక్షన్ 364ఎ కింద నేరం రుజువు చేయడానికి ప్రాసిక్యూషన్ ఈ కింది అంశాలను నిరూపించాల్సి ఉంటుందని స్పష్ట మవుతుంది :

(1) (1) నిందితుడు ఒక వ్యక్తిని కిడ్నాప్ లేదా అపహరించడం;

(2) సదరు కిడ్నాప్ లేదా అపహరణ తర్వాత అతన్ని నిర్బంధంలో ఉంచడం;

(3) కిడ్నాప్ లేదా అపహరణ ధనం కోసం.

ప్రస్తుత కేసులో, పి.డబ్ల్యు.1 వాంగ్మూలంలో తనకు అపరిచితుడి నుంచి (అప్పీలుదారు/నిందితుడు) తన కొడుకు (పి.డబ్ల్యు.2) అపహరించబడినట్టుగా ఫోన్ వచ్చిందని, అతని విడుదల కోసం రూ.2 లక్షలు డిమాండ్ చేశాడని స్పష్టంగా పేర్కొన్నాడు.ఈ విషయాన్ని పి.డబ్ల్యు.2 కూడా దృఢపరుస్తూ అప్పీలుదారు/ నిందితుడు తన తండ్రి(పి.డబ్ల్యు.1)తో మాట్లాడ్డం, మరియు బంధ విమోచన ధనంగా రూ. 2లక్షలు డిమాండ్ చేయడం విన్నానంటూ నిర్దిష్టంగా వివరించాడు.తనకి కిడ్నాపర్ ఉదయం 08:30 గంటలకు పోన్ చేశాడని, తనని పి.వి. నరసింహారావు ఎక్స్ ప్రెస్ వేలో 95వ పిల్లర్ వద్దకు నగదుతో రవలసిందిగా సూచించాడని, ఆ ప్రకారమే తను టాస్క్ పోర్స్ బృందంతో అక్కడికి వెళ్ళినట్టుగా పి.డబ్ల్యు.1 నిర్దిష్టంగా తన

వాంగ్మూలంలో పేర్కొన్నాడు.అప్పీలుదారు/నిందితుడు పి.డబ్ల్యు.1ని గుర్తించేందుకు వీలుగా చేతిని పైకి ఎత్తాల్సిందిగా ఆదేశిస్తు పి.డబ్ల్యు.1 నగదును అందించిన తక్షణమే అతనికి పి.డబ్ల్యు.2ను అప్పగిస్తానన్నాడు.తను పి.వి. నరసింహా రావు ఎక్స్ ప్రెస్ వే వద్దకు చేరుకుని తన చేతిని పైకి ఎత్త గానే కిడ్ నాపర్ / నిందితుడు అక్కడికి రావడంతోటే కొద్ది సెకండ్లలోనే పోలీసులు అక్కడికి వచ్చి అతన్ని చుటూ ముట్టారు.

తనకు పోన్ చేసి బంధ విమోచన ధనంగా రూ.2 లక్షలు డిమాండ్ చేసిన మరియు పోలీసులు చుట్టుముట్టిన వ్యక్తి అప్పీలుదారు/నిందితుడుగా గుర్తించినట్టు నిర్దిష్టంగా పేర్కొన్నాడు.పి.వి.నరసింహారావు ఎక్స్ ప్రెస్ వే వద్ద టాక్స్ ఫోర్స్ బృందం అప్పీలుదారు/నిందితుదిని చుట్టు ముట్టినట్టుగా పి.డబ్ల్యులు. 2 మరియు 5 వాంగ్మూలాలు కూడా తెలియ జేస్తున్నాయి.ఆ తర్వాత అప్పీలుదారు/ నిందితుడు గోపాలాపురం పోలీసు స్టేషన్ కి తరలించబడ్డాడు.ఈ సంఘటనలన్నీ అప్పీలుదారు/నిందితుడు పి.డబ్ల్యు. 2ను కిడ్నాప్ చేసినట్టు గాను, నిర్బంధంలో వుంచినట్టు గాను మరియు అతని ఆధీనంలోంచి అతన్ని విడుదల చేయద్నికి చెల్లించాల్సిందిగా డిమాండ్ చేయడాన్ని స్థిరంగా నిరూపిస్తున్నాయి.

24. మల్లేషి ***వర్సెస్ స్టేట్ ఆఫ్*** కర్నాటక (2004(2) ఎ యల్ డి(క్రిమినల్) 833 = (2004)8 యస్ సిసి95) కేసులో బంధవిమోచన ధనం కోసమే డిమాండ్ చేయడంలోని ఉద్దేశ సారాంశమని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది.విడుదల ధనం కోసం కిడ్నాప్ నేరం నిరూపితమైన పక్షంలో జరిమానాతో పాటు మరణ శిక్ష లేదా జీవిత ఖైదు విధించబడుతుంది.ఇంతకంటే తక్కువ శిక్షలు విధించబడవు.శిక్షను బట్టి నేర తీవ్రతని శాసన సభ ఏ విధంగా పరిగణించిందో దాని తీవ్రతని బట్టి అర్థం చేసుకోవచ్చు. అందువల్ల రికార్డులోని సాక్ష్యాన్ని పరిశీలించేటప్పుడు నిందితుని ఉద్దేశ తీవ్రతను దృష్టిలో పెట్టుకోవాలి.

సంక్షిప్త ఆక్స్ ఫర్డ్ ఆంగ్ల నిఘంటువు 2002, పేజీ 1186లో, 'ర్యాన్సమ్' పదానికి అర్థం 'ఎవరైనా వ్యక్తిని నిర్బంధించి అతని విడుదల కోసం డబ్బు డిమాండ్ చేయడం. అందువల్ల బంధవిమోచనధనం చెల్లించాల్సిందిగా దబాయించి అడిగే సమయంలో లేదా ఆవిధంగా తెలియ జేసే సమయంలో ఆ వ్యక్తి కస్టడీలో అపహరించబడిన లేదా కిడ్నాప్ చేయబడిన వ్యక్తి ఉండాలి.ప్రస్తుత కేసులో, అప్పీలుదారు/ నిందితుడు 03-02-2011 సాయంత్రం సుమారు 5 గంటలకు బాధిత బాలుడిని కిడ్నాప్ చేసి అతన్ని తన అధీనంలోంచి విడుదల చేసేందుకు ఆ రోజు సాయంత్రం రూ.2లక్షలు బంధవిమోచన ధనంగా డిమాండ్ చేశాడు.2 2004 (2) ALD (Cri) 833 = (2004) 8 SCC 95

---

ఆ మర్నాడు ఉదయం కూడా అప్పీలుదారు/ నిందితుడు తన డిమాండ్ ను పునరుద్ఘాటించాడు.అప్పీలుదారు/నిందితుడు తను డిమాండ్ చేసిన విడుదల ధనం వసూలు చేసుకోవడానికి రావడంతోటే, 04-02-2011న ముఫ్తీ (యూనిఫారం ధరించే వ్యక్తులు వేసుకొనే సాదారణ వేషం)తో ఉన్న పోలీసు బృందం అతన్ని అదుపులోకి తీసుకున్నారు.

25. అప్పీలుదారు/నిందితుల తరపున వాదనలను వినిపిస్తూ తను కోర్టులో చెప్పాల్సింది పోలీసులు బోధించినట్టుగా పి.డబ్ల్యు.2 తన క్రాస్-ఎగ్జామినేషన్లో అంగీకరించాడని తెలిపారు.అందువల్ల బాధితుడు పి.డబ్ల్యు.2 సాక్ష్యానికి విశ్వసనీయత లేదు.తన క్రాస్ – ఎగ్జామినేషన్లో, "నిన్న మా నాన్నతో నేను కోర్టుకు వచ్చినప్పుడు పోలీసు సిబ్బంది నా వద్దకు వచ్చి వాళ్లు చెప్పినట్లుగా కోర్టులో చెప్పాలని నాకు బోధించారు" అని పి.డబ్ల్యు.2 చెప్పింది వాస్తవమే. పి.డబ్ల్యు.2 సాక్ష్యాన్ని జాగ్రత్తగా పరిశీలించినట్లయితే అతను తన కిడ్నాప్ వివరాలతో *పాటు అప్పీలుదారు/నిందితుడు రూ.2 లక్షలు విడుదల ధనం కూడా డిమాండ్ చేసినట్టుగా*

*తెలియజేశాడు.అతను అప్పీలుదారు/నిందితునితో కలసి ప్రయాణించే అవకాశం మరియు అతి సమీపం నుంచి అతన్ని చూసే అవకాశం అతనికి లభించింది.బహిరంగ కోర్టులో అతను అప్పీలుదారుని/నిందితుడిని* గుర్తించాడు.తన సుదీర్ఘ క్రాస్–ఎక్జమినేషన్లో అతను అదే విషయం పునరుద్ఘాటించాడు.ప్రస్తుత కేసులో నేరశిక్షాస్మృతి (సిఆర్పిసి ) సెక్షన్ 161 వాంగ్మూలం (స్టేట్ మెంట్ ) చూపుతూ పి.డబ్ల్యు.2 జ్ఞాపక శక్తిని పోలీసులు పునశ్చరణ గావించి ఉంటారు. అందువల్ల పైన తెలిపిన విధంగా పి.డబ్ల్యు.2 అంగీకారం ప్రాసిక్యూషన్ కేసు పైన ప్రతికూల ప్రభావాన్ని చూపదు సరికదా సదరు అంగీకారం ఆధారంగా అతని వాంగ్మూలాన్నంతటిని తోసిపుచ్చలేము. పి.డబ్ల్యు.2 ఒక స్థిరమైన, ప్రబలమైన, నమ్మదగిన మరియు సత్యసంధత గల సాక్షి, అతని సాక్ష్యం తొలగించలేము.ఇంతే కాదు, ఆరోపిత నేరంతో అప్పీలుదారు/నిందితుని జత కలపడానికి రికార్డులో పి.డబ్ల్యు.1, పి.డబ్ల్యు.3 మరియు పి.డబ్ల్యు.5 సాక్ష్యం కావల్సినంత ఉంది.

26. అప్పీలుదారు/నిందితుని తరపున విద్యావంతురాలైన న్యాయవాది మహమ్మద్ పై జాన్ అహమ్మద్ అలియాస్ ***కాలు కేసు ( పైన చెప్పబడిన)*** కేసును ఆధారంగా చేసుకున్నారు.ఆ కేసులో గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం నిందితుడిని నిర్దోషిగా ప్రకటిస్తూ ఘటన జరిగిన రోజు నిందితుడు బస్తీలో కనిపించాడని మరియు బంధవిమోచన ధనం డిమాండ్ చేస్తూ అజ్ఞాత వ్యక్తి నుంచి ఫోన్ వచ్చిందన్న విషయం నిందితుని పైన అనుమానం లేవదీసినప్పటికి, ఆ అనుమానం ఎంతటి తీవ్రత గలదైనప్పటికీ కేవలం బాడితుడి తల్లిదండ్రుల వాంగ్మూలం మీదనే నిరూపణ స్థానాన్ని ఆక్రమించడానికి లేదంటూ తీర్పు వెలువరించారు.సదరు న్యాయపూర్వకమైన స్థితిని గురించి ఎలాంటి వివాదం లేదు.అయితే, ప్రస్తుత కేసులో, అప్పీలుదారు/నిందితుడు తప్పు చేస్తున్నప్పుడే పోలీసుల చేతిలో పట్టుబడ్డాడు.పి.డబ్ల్యు.2 అప్పీలుదారు/ నిందితుని వెంటే ఉండటానికి మరో డ్రైవరు పి.డబ్ల్యు.5 గమనించాడు.అప్పీలుదారు/ నిందితుడు పి.డబ్ల్యు.2ను

సూటిగా చూపడంతో పోలీసులు ఇంకా పి.డబ్ల్యు.1 అతన్ని గుర్తించారు.అందువల్ల, పైన చెప్పబడిన తీర్పు ప్రస్తుత కేసుకు అన్వయించదు.

27. అప్పీలుదారు/నిందితునికి ఆరోపిత నేరంతో సంబంధం ఉందనడానికి ప్రబలమైన, నమ్మదగిన మరియు అనివార్యమైన చాలా మమడి సాక్ష్యాలు రికార్డులో నమోదయ్యాయి.భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) సెక్షన్ 364ఎ కింద నిందితుని శిక్షార్హమైన నేరానికి సంబంధించి సహేతుకమైన సందేహానికి అతీతంగా ప్రాసిక్యూషన్ నిందితుని నేరాన్ని నిరూపించింది. రికార్డులోని సాక్ష్యాన్నంతటినీ దిగువ కోర్టు శ్రద్ధగా పరిశీలనతో విశ్లేషించి, మౌఖిక మరియు లిఖిత పూర్వక సాక్ష్యం ఆధారంగా అప్పీలుదారు/నిందితుడిని దోషిగా తేల్చి శిక్ష విధించింది.ఇందులో మరో విభిన్నమైన దృకృధం అవలంభించే అవకాశం లేదు.అప్పీలుదారు/నిందితుని తరపున చేసిన వదనలన్నీ విఫలమయ్యాయి.క్రిమినల్ అప్పీలు యోగ్య రహితమైనది మరియు కొట్టి వేయదగినది.

28. ఫలితంగా, షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలు (అత్యాచారాల నిరోధక చట్టం) ప్రత్యేక న్యాయమూర్తి– సహితమైన – ఆరో అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి, సికింద్రాబాద్, సెక్షన్ 364 ఎ కింద శిక్షర్హమైన నేరానికి 01–11–2012న సెషన్స్ కేసు నంబరు. 19/2012లో అప్పీలుదారు/ నిందితుని పైన దోషిత్వం మరియు శిక్షను ఖరారు చేస్తూ వెలువరించిన, సవాలు చేయబడిన తీర్పును ఖాయ పరచడమైనది.

అప్పీలుదారు/ నిందితుడికి బెయిల్ మంజూరు చేస్తూ. 05–07–2016. క్రిమినల్ ఎ.యం.పి.నెంబరు.877/2016లో ఉత్తర్వులు వెలువరించారు.క్రిమినల్ అప్పీలు కొట్టివేయబడిన కారణంగా అప్పీలుదారు/ నిందితుడు తక్షణమే దిగువ కోర్టులో లొంగిపోవాలని, అలా కానీ పక్షంలో అప్పీలుదారు/నిందితుడిని చట్టపరంగా నిర్బంధంలోని తీసుకోవలసింది

గాను, మిగిలిన శిక్షా కాలాన్ని గడపడానికి జైలు అధికారుల ముందు హాజరు పర్చాల్సిందిగా సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించడమైనది.

ఈ క్రిమినల్ అప్పీలులో ఇతర పిటిషన్లు ఏమైనా పెండింగులో ఉంటే వాటిని మూసివేస్తున్నట్టుగాతీర్పు చేయడమైనది.

**ప్రధాన న్యాయమూర్తి రాఘవేంద్ర సింగ్ చౌహాన్**

**న్యాయమూర్తి డాక్టర్ షమీమ్ అక్తర్**

తేదీః 06.08.2019